నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శుక్రవారం 13 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 13, 2023 | JANAGAON | పేజీలు : 12 PAGES

జిల్లాలోని మూడు అసెంబ్లీ స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేసి 'తీన్‌మార్' మోగించడమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నది. జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో జనంలో పట్టున్న వారినే పార్టీ అధిష్ఠానం అభ్యర్థులుగా నిలుపడంతో ఆయా స్థానాల్లో గెలుపు ఖాయమనే అభిప్రాయాలు రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈనెల 16న జనగామలో ఎన్నికల సమర శంఖాన్ని పూరించేందుకు పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ రానుండడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నయా జోష్ నెలకొన్నది. జిల్లా కేంద్రంలోని వికాస్‌నగర్ వద్ద మెడికల్ కాలేజీ గ్రౌండ్‌లో సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. జన సమీకరణ తదితర అంశాలపై బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహా ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, రాజయ్య, పార్టీ నేతలు దృష్టిసారించారు. మండలాల వారీగా విస్తృత సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు.

-జనగామ, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ)

# గెలుపే లక్ష్యం..

**జిల్లాలో 'తీన్'మార్ మోగించేందుకు బీఆర్‌ఎస్ వ్యూహాత్మక అడుగులు**

- 16న సీఎం సభ ఏర్పాట్లలో నిమగ్నమైన నేతలు
- లక్షమందితో నిర్వహణకు సమాయత్తం
- గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం
- సమావేశాలతో అభ్యర్థులు ఎర్రబెల్లి, కడియం, పల్లా, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి బిజీ..

2లో





సీఎం సభ కోసం మైదానం చదును చేస్తున్న సిబ్బంది

## 16న జనగామలో ప్రజా ఆశీర్వాద సభ

- ఉమ్మడి జిల్లాలో తొలి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న సీఎం కేసీఆర్
- సిద్దిపేట రోడ్డులో విస్తృత ఏర్పాట్లు
- సభా వేదిక స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు
- ఏర్పాట్లపై అధికారులకు సూచనలు..

8లో



బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- 'స్టేషన్ ఘనపూర్'పై బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయం
- కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావు
- అభివృద్ధి చేసే సర్కారుకే ప్రజలు అండగా ఉంటారు
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి
- వంగాలపల్లిలో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

8లో

## అత్తను చంపిన అల్లుడు

- కుటుంబ కలహాలే కారణం
- గన్‌తో కాల్చి హత్య చేసిన కానిస్టేబుల్
- పోలీసుల అదుపులో నిందితుడు
- గుండ్ల సింగారంలో ఘటన

IV

## ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండాలి

- ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి
- పకడ్బందీగా విధులు నిర్వర్తించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య

3



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య



మంత్రి హరీశ్‌రావు



ఎమ్మెల్యే రాజయ్య



మాజీ ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు

## బీఆర్‌ఎస్ సారథులు

- నియోజకవర్గాలకు ఇన్‌చార్జిల నియామకం
- మొదటి విడత జాబితాను ప్రకటించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- జనగామకు మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు
- వరంగల్ తూర్పునకు ఎమ్మెల్సీ బండా ప్రకాశ్
- ములుగుకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, భూపాలపల్లికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య
- మహబూబాబాద్‌కు మంత్రి సత్యవతి రాథోడ్, ఇల్లందుకు ఎంపీ వద్దిరాజు

2లో